Regd No N. 45 / M 3813

విడిపత్రిక ౦-౧-౨

గోలకొండపత్రిక

1-2490 ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ [illegible] చిత్రభాను శ్రావణ బ॥ ౫ (౩౫-౧౧-౧౩౫౧ఫ.) సోమవారము ● సంచిక ౩౪

మాస్కో రంగంలో రష్యనుల విజృంభణ

సాలమన్ దీవులనుండి జపానీయ బలము దూరముగపోవుట

ఈ ఆగస్టు ౨౫వ తేది మొదలుకొని ౨౬వ తేదిరకు నానాకేంద్రములనుండి వెలసిన యుద్ధసమాచారములిక్కడ తెలుపబడుచున్నవి.

చైనా

చైనాలో కియాన్సిరాష్ట్రము యొక్క రాజధానియగు నాన్చాంగునకు ౫౦ మైళ్ళ దక్షిణములో నుండు లిన్చ్వాను చైనీయసేనలు ఆగస్టు ౨౪వ తేదిన తిరుగ ఆక్రమించినవి. అక్కడనుండి జపానీయ సేనలప్పుడే అక్కడినుండి ఉత్తరముఖముగా పారిపోయినవి. చైనీయులు అక్కడినుండి ఉత్తరముగపోయి లిన్చ్వానునకు నాన్చాంగునకు మధ్యనుండు [illegible] పట్టణమును పట్టుకొనిరి. [illegible]

[illegible]

మధ్యప్రాచ్యము

[illegible]

సమీప ప్రాచ్యము

[illegible]

రష్యా

[illegible]

ఇతరములు

[illegible]

[illegible] రష్యను సేనలు జర్మనుస్థావరముల పై దెబ్బలు తీయుచున్నారు. [illegible] రష్యను సేనలు జర్మనుస్థావరము [illegible] కొన్ని రష్యను విమానాలు బర్లిను, డాన్జిగు ముఖ్యనగరాలపై [illegible]

"కవితావిశారద" "బి.టిం.పి" పంతము ఆంజనేయులునాయుడుగారి గ్రంథచౌర్యము

ఈమధ్య "ఆణాగ్రంథమాల" వారు ప్రచురించిన "బమ్మెరపోతన" అను పేరుగల గ్రంథమును చదువుట తటస్థించినది. పుస్తకముపై గ్రంథకర్తగారిపేరుకంటె ప్రధానమయిన వారిబిరుదము మాత్రము వెంటనే పొడకట్టినది.

అట్లుపొడకట్టిన "కవితావిశారద" అను బిరుదమును శ్రీ పంతము ఆంజనేయులు బి-టి-పి గారు వహించినట్లు తెల్లమయినది.

గ్రంథమును చదివితిని - మరునాడే మామిత్రులొకరు ఈపోతనచరితమును తెరిచి దానినిచేతబట్టుకొని నాతో దానిని చూపించుచు ... సాకల్యముగ తెలిసెను -

[illegible]

"కవితావిమర్శనము"

[illegible]

ఇష్తెహార్ హాజరీ

మజ్లిస్ఆలియా ముల్కీ సర్కారెఆలీ

సిరస్తె మురాఫా దీవానీ.

మొకద్దమా నం. ౯ ౧౯ బాబ్తె ౧౩౫౧ఫ. తేరీ మురాఫా.

రేణింతల మల్లయ్యా మురాఫా,

బనాం మురాఫెఅలియా (౧) శక్కుమ్మ జవుజె ... రెడ్డి ... వృత్తి ... బొల్లారం (౨) శ్రీరాంరెడ్డి ... మొత్తం ... వృత్తి ఖానాదారీ సాకీన్ పోచంపల్లి తాలూకా భొంగీర్.

పైన తెలుపబడిన దావాలో అదాలతు దీవాని బల్దాయొక్క తీర్పుకు అసమ్మతిని తెలుపుచు అదాలతుఆలియాలో నిగరానికొరకు దాఖలుచేయబడినది- నిగరానియొక్క విచారణకొరకు తేదీ ముకర్రరుచేసి మీపేర సమనులు పంపినప్పటికిని మీపతా దొరకనందున సమనులు తామీలుకాలేదు-కనుక నిగరానిదారు యొక్క దరఖాస్తు ప్రకారము ఈప్రకటనద్వారా మీకు తెలియపరచుటయేమనగా ౧౩౫౧ఫ- ... అదాలతుఆలియా యొక్క ... హాజరై పైర విచారించి జవాబుదేహీ గాని చేయవలసినది- గైరుహాజరైనపక్షమున మురాఫా ... నుండి ఏకతరఫా ఫైసలాచేయబడును- ఫక్తు.

మదద్గార్ మోతమద్ మజ్లిస్-

భువనగిరి

(స్వ-వి) సోమవారముగూ-౧౧-౫౧ఫ.

స్థానికగంజులో మిత్రమండలి స్థాపించి ఐదు మాసములు కావచ్చెను- అందులో ఒక వయోజన రాత్రిపాఠశాల నేర్పరచియుండిరి. కొద్దిమాసములుమాత్రము చక్కగానడిచెను-ఇప్పుడు మాన్పివేసినారు- కారణము తెలియదు-

గ్రామంలోని విజ్ఞానాంధ్ర భాషానిలయము శ్రీయుత అయిట్లలక్ష్మీనరసింహారెడ్డిగారి [illegible] పాలనలో పునరుద్ధరింపబడి ప్రస్తుతము [illegible] గ్రంథాలయాభిమానులగు శ్రీ చామకూర నారాయణగారు శ్రీ [illegible]గారల కార్యదర్శిత్వమున నడుపబడుచున్నది-

ప్రస్తుతమువిరివిగా చందాదారులను చేర్పుటకు యత్నము గ్రంథములనుగూర్చి ప్రయత్నములు జరుగుచున్నవి- యం. నర్సయ్య విద్యార్థి అభిమానముగా లైబ్రేరియన్ పనిచేయుచున్నారు-ప్రతినిత్యము పాఠకులసంఖ్య ౧౫ వరకు మించుచున్నది-

స్థానికపంజరిలో సుమారు పదకొండు మాసములక్రింద ఒకదారిదిత్తారిహత్య నాత్రకు జవీరయ్య చేసియుండెనట్టి కేసు స్థానిక మున్సిఫ్ కోర్టులో విచారణజరిగి సెషన్సు కోర్టుకు విచారణకు పోయియుండెను- మొన్న ౧౫-వ మొహరమునివారము ప్రథమ న్యాయమూర్తులగు సమక్షములో విచారణపూర్తి అయ్యి తీర్పులో పందితుని కి మరణదండన విధింపవలయునను అభిప్రాయముతో నగరమున్న కొత్వాలు స్థానమునకు పంపబడెను-

పోల్కంపల్లి లక్ష్మీకాంతరావుగారి మరణము

నల్లగొండ, తేది ౮౧౮ మొహరమున ౧౩౫౧

శ్రీ పోల్కంపల్లి లక్ష్మీకాంతరావుగారు స్థానిక న్యాయవాదులలో విఖ్యాతులు-కరీంనగర్ జిల్లాకు చెందినవారు. నగరంలో న్యాయవాదపరీక్షయందుత్తీర్ణులై నాలుగుసంవత్సరములనుండి స్థానికములో న్యాయవాదవృత్తి అవలంబించిరి. రెండు వారములకుముందు తమ భార్యపిల్లలను తీసుకవచ్చుటకై కరీంనగరం వెళ్ళియుండిరి-అకస్మాత్తుగా విషజ్వర పీడితులై ౧౫ మొహరం సాయంత్రం కాలగతులైరి. కేదుయీ వార్త స్థానిక న్యాయవాదులకు తెలియగనే కోర్టుపనులన్నియు ఆపివేయబడెను-న్యాయాధికారులను విచారప్రకటన గావించిరి-౧౭వ తేది దుకాణములన్నియు మూయబడెను-సాయంత్రము ౬గంటలకు జిల్లా ఆంధ్ర కమిటీపక్షమున శ్రీయుత యం. నారాయణరెడ్డిగారి అధ్యక్షతన స్థానికాంధ్రుల సమావేశము జరిగినది తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

శ్రీమాన్ కీర్తిశేషులయిన పోల్కంపల్లి లక్ష్మీకాంతరావుగారు స్థానిక ఆర్యసమాజ ప్రముఖులగుటచే వారి అకస్మిక మరణమునకు శోకము వెల్లడించి ఇందు పురవాసులకు కలిగిన విషాదము వర్ణనాతీతము- శ్రీమాన్ కీర్తిశేషులయినవారు స్థానిక న్యాయవాదులలో చాలాగౌరవముసంపాదించి సర్వ దుర్జనులకు భయము కొలుపు ఆర్యసమాజము యొక్క మంత్రిపదవిని గతమూడుసంవత్సరములనుండి స్వీకరించి సమాజమునకు చేసినసేవ మనమందరమెరింగినదే ఈసంవత్సరము శ్రీవారు ఆర్యసమాజమునకు ప్రధానులయి మన దౌర్భాగ్యవశమున చిత్రభాను సంవత్సర శ్రావణ ౧౦ శుక్రవారము సాయంత్రము ఆరుగంటలకు కరీంనగరమున పరలోకగతులయి మనలనందరిని దుఃఖాంబుధిని ముంచివేసిరి. శ్రీవారు ఆర్యసమాజమునకే కాక వైదిక బాలికాపాఠశాలకు సంయుక్త కార్యదర్శియయి ఆంధ్రజన సభయొక్క కార్యకారిణీసభ్యులుగను చేరి పెక్కుకష్టములకోర్చిచేసిన దేశసేవ మనకెన్నటికి మరువరాదు. ఈపురవాసులందరు శ్రీవారి ఆత్మకు శాంతిప్రసాదింప జేయుటకును, మరియువారి బంధుకోటికి దుఃఖోపశమనము శాంతియు కలుగజేయుటకయి పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు!

ఇట్లు

టి. ఆర్. నట్రాజ్

మంత్రి ఆర్యసమాజము నల్లగొండ.

హె. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

నోటీసు

ఇందుమూలముగా అందరకు తెలియచేయుట యేమనగా, యింతవరకు ప్రయాణముల తగ్గింపుచార్జీలు హె. ఘ. వ. నిజాంస్టేటు రైల్వేవార కమ్మర్షియల్ డిపార్టుమెంటువారిచే యివ్వబడుచున్నవి. ఇకముందు వాటికొరకు యివ్వబడు దరఖాస్తులు యిదివరకువలె చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటుకు గాక, చీఫ్‌కమ్మర్షియల్ మేనేజరుకు పంపుకొనవలెను.

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర శ్రావణ బ॥ ౫ సోమవారము

౧౩౪౯ ఫ॥ నివేదిక.

హైదరాబాదు ప్రభుత్వము వారు ౧౩౪౯ ఫసలీసంవత్సర నివేదికను ప్రకటించినారు. దానినిబట్టి రాష్ట్రమందు క్రమక్రమముగా జరుగుచున్న అభివృద్ధి మనకు తెలియ వచ్చుచున్నది. ఈ నివేదికలో విద్యావిషయమును గురించి ఒక ప్రకరణమున్నది. ప్రతిసంవత్సరము విద్యాశాఖా నివేదిక ప్రకటించబడు చున్నదని అనుకొందుము. ఆనుధ్య రెండు మూడుసూరులు విద్యాశాఖ యొక్క ప్రత్యేకనివేదికను పత్రికల కందించిరి. మరలయీ మూడేండ్లనుండి అది పత్రికలకు లభింపలేదు. కారణ మేమో తెలియదు. మతశాఖానివేదిక కూడా ప్రత్యేకముగా ప్రకటితమగు చున్నది. అదియు యీమూడేండ్లనుండి లభింపలేదు. దానికికారణమేమో అదియు తెలియదు. పురాతత్వశాఖానివేదికలను స్థానికపత్రికలవారవాది నుండియు బొందుటలేదు- వానిని పత్రికలకంపుట చాలా అవసరము- మనరాష్ట్రచరిత్రకవిముఖ్యాధారములు-

ఇప్పుడుప్రకటితమైన సర్వ విషయములతోకూడిన నివేదికలోని యంశాలనుగురించి చర్చించేదానికిముందు ఒక ముఖ్యాంగతిని ప్రభుత్వము వారికి సూచించవలసియున్నది. ఈనివేదికలో మొదటిప్రకరణముఅని వ్రాసినారు. అందు రాష్ట్రముయొక్క భౌతికస్వరూపము, చారిత్రికము, ప్రభుత్వపద్ధతి, సివిల్ విభాగములు అను అంశములను [illegible]రువారు దశవార్షికనివేదిక ౧౩౩౯నుండి ౧౩౪౯ ఫసలీవరకుండు వట్టిదానిని చూడుడుఅని వ్రాసినారు. ఆకాలముగడచి ౧౦ వండ్లు అయిపోయినది. చరిత్రలో మార్పులు కలిగినవి. ప్రభుత్వపద్ధతిలో మార్పులు కలిగినవి. భౌతికములోను మార్పులు కలిగినవి. బరారురాజ్యము మనకు ఒక విధముగా లభించినది. సివిల్ డివిజనులలోను మార్పులుకలిగినవి. కొత్తజనాభా కూడా వచ్చినట్లే. కావున ౧౩౪౧నుండి ౧౩౫౧వరకు ఒకక్రొత్త దశవార్షికనివేదికను ప్రకటించుట చాలా అవసరము. ఆ ౧౦ వండ్లనాటి దశవార్షిక నివేదిక కూడా ఇన్నేండ్లతర్వాత లభ్యమగుచున్నదో లేదో చెప్పజాలము. లభించినను కాలదోషముచేతదానివిలువ మాసిపోయియున్నది. హైదరాబాదు సివిల్ సర్వీస్‌పరీక్షలకు అభ్యర్థులగు వారికిని ఇదే పాఠ్యగ్రంథాలలో ముఖ్యమైనది. వారికినీ ప్రాతముచ్చట్లవల్లలాభము కలుగదు. కావున ముందు సంవత్సరములో నైన ప్రభుత్వమువారుక్రొత్తదశవార్షికనివేదికనుసిద్ధముచేయుట అవసరము.

౧౩౪౯ఫసలీనివేదిక ప్రకారము రాష్ట్రమందుభూమిపన్నులవలన ఆదాయము [illegible]రూ॥ ప్రభుత్వానికి లభించినవి. ఆబ్కారీవలన [illegible] రూ॥ ఆదాయముకలిగినది. సుంకము వలన ౧౫౦,౨౨౦౦౦, రూ॥ వచ్చినవి. రైలుబస్సులనుండి [illegible] రూ॥ నికరాదాయం కలిగినది. ఈనాలుగును ముఖ్యమైనఆదాయపు పద్దులు. వీటి పైనప్రభుత్వము ఆధారపడియున్నది- గతనివేదికలో ౧౧౮ గ్రామాలలో గ్రామపునర్నిర్మాణ కార్యక్రమము సాగించియుండిరి. ఈనివేదికా కాలములో ౧౫౦ గ్రామాలలో సాగించినారు. ప్రతి తాలూకాలోను రెండుగ్రామాల ప్రకారమైనను ఈకార్యమును సాగించ వీలున్నది- అదిక్రమముగా జరుగ వచ్చును.

ఈరాష్ట్రములో ఇప్పుడు ౫౦౨౫ మైళ్లరోడ్లు కలవని తెలిపినారు. ఇంకభివృద్ధికబడుచున్నది. మొత్తముగ౧౩౭౨ మైళ్లపొడవు రైలుమార్గముకలదు. ఆదిలాబాదుకు రైలుబాటను నిర్మించుచున్నారు. కాని రైలుకమ్మీలు దొరకనందున పనిపూర్తి కాజాలకపోయినది. మనరాష్ట్రములో ఇంకను కొన్ని జిల్లాలకు రైలుబాటలులేవు. ఇదిముఖ్యముగా తెలంగాన జిల్లాలకే కలిగిన ఇబ్బందిగా కనబడుచున్నది. తెలంగానావాసులు వెనుకబడుట కిదికూడా ఒక కారణము. ఇంతవరకు మెదకు, నల్లగొండ, కరీంనగరు,జిల్లా ప్రధాన స్థలాలకు రైలుమార్గము లేక పోయెను. ముందుకాలములో అనగా యుద్ధానంతరమైనను ప్రభుత్వమువారు ఈలోపాన్ని తొలగింతురని కోరుచున్నాము. ఇప్పుడు సర్కారీబస్సు సర్వీసు ౩౬౫౨ మైళ్ళపొడవున సాగింప బడుచున్నదని తెలిపినారు. రైలునుండి బస్సులనుండి [illegible]రూ॥ ఆదాయం వచ్చినది అందు ఇంచుమించు సగమువరకు అనగా ౧ కోటి ౧౪ లక్షలు వీటిపై వ్యయమైనది. ఈవ్యయము అత్యధికముగానున్నది. దానితగ్గించుటలోచనలు ఆర్థికమంత్రిగారాలోచింతురుగాక.

రాష్ట్రములో ౧౧౧౦ టప్పాస్థలాలేర్పాటైనవి. ౨౨౦౦౦ గ్రామాలకు గాను ఇవిచాలవు. ౨౦ గ్రామాలకు ఒక టప్పాప్రకారముండినట్లు కనబడుచున్నది. కాని నగరాలలో ఎక్కువ సౌకర్యాలున్నందున గ్రామాలకీసంఖ్య చాలదని ప్రజలు ఘోషించుచున్నారు ఈసంఖ్యను రెండంతలవరకైనను పెంచవలెను టప్పావృద్ధిలో రాష్ట్రాభివృద్ధి కనబడును. ప్రజలకు టప్పా అందుబాటులో ఉండవలెను. నగరములో దినానికి రెండుమూడుమారులు టప్పా లభించుచున్నప్పుడు గ్రామాలలో రెండుదినాలకొకమారైన టప్పాఅందునట్లు చేయుట అవసరము. ఇప్పటిటప్పానాజింగారు ఉత్తమోత్తములు- వీరి అధికారకాలములో ఈలోపములన్నియు తొలగిపోవునని ఆశించుచున్నాము.

వైద్యవిషయములో మ-ఘ వ-నిజాం ప్రభువుగారు స్వహస్తములతో హైదరాబాదునగరమందు నిజామియా యునాని వైద్యాలయ ప్రారంభోత్సవమును గావించిరి రాష్ట్రములో ౭౭ యునానీ వైద్యాలయము లున్నవని వ్రాసినారు. పైగా ౨౪ ఆయుర్వేద యూనానీ వైద్యాలయము లున్నవి అని వ్రాసినారు. కాని ఆయుర్వేద వైద్యాలయము లెన్నికలవో ప్రత్యేకించిచూపించలేదు చూపించినచో వాటి సంగతి సందర్భాలు తెలసుకొనగలుగు చుంటిమి-

విద్యకై ప్రభుత్వమువారు ౫౩౪౨ బళ్లను నడిపించుచున్నారు. వాటిపై [illegible] లక్షలకుపైగా వ్యయముచెసినారు. అయితే విద్యాభివృద్ధి క్రొత్తజనాభా ప్రకారము రాష్ట్రమందు విద్యావ్యాప్తి నూటికి ౭కులోపలనేయున్నదని తెలియ వచ్చును. ఇదేమియు తృప్తికరముగా లేదు.

ఇవి నివేదికలోని ముఖ్యవిషయములు- మొత్తముపైనివేదికాకాలమందు ప్రాక్పముకన్నను ఎక్కుడభివృద్ధి కనిపించుచున్నది-

సంస్థానాలకు జాతీయాశయముల అంగీకారావసరము

ఇందూరు మహారాజాగారి ప్రకటన

ఇందూరు, ఆగస్టు ౨౫

ఇందూరుమహారాజాగారు భారతదేశస్వాతంత్ర్యమువిషయములో సంస్థానముల వారికర్తవ్యమునుగురించి యీక్రిందిప్రకటనచేసిరి =

"భారతజాతీయాశయములతో సంస్థానముల వారిప్పుడు అధికమైనసంబంధమును కలుగజేసికొనుటముఖ్యకర్తవ్యమైయున్నది- బాహుదాపీసులుగా ఉండుకాలము గడచిపోయినది- అన్ని సంస్థానములవారున్నూ ఇండియా యూనియను యేర్పడినప్పుడు దానిలోనిష్పంకయముగా చేరవలెను. ఈవిషయములో ఎట్టి మినహాయింపులున్నను ఉండరాదను దేశములోనూతనజాతీయ ప్రభుత్వమేర్పడినప్పుడు మనఃపూర్వకముగా దానితో సహకార మొనరించవలెను-

జపాను,జర్మనీ, యిటలీదేశముల వారు ప్రభుత్వజీవితవిధానముయొక్క ముఖ్యాంశముల నాశనముచేయుచున్నారుగనుక యీ దేశముల వారిని యుద్ధములో పూర్తిగాఓడించి అడచివేయుటకు అమెరికాసంయుక్తరాష్ట్రములు, చీనా రష్యా,బ్రిటను మొదలైనదేశములవారిప్పుడు మిత్రమండలిగా యేర్పడి శత్రుదేశముల వారితో యుద్ధముచేయుచున్నారు- వీరిని ఓడించుటకొరకు యీమిత్రమండలిలోచేరుట యిండియా కుకూడముఖ్యకర్తవ్యమైయున్నది- కాంగ్రెసు, ముస్లింలీగు మొదలైనపార్టీల నాయకులు ఈపార్టీలకుసమాధానముకలిగేలాగు చేసియుండినయెడల యిండియాకూడా మిత్రమండలిదేశములలో చేరగలిగియుండును- ఈనాయకులీలాగుచేయకపోవుటవల్ల నాశత్యధికమైనవిచారమున్నదిగుటన్ను కూడాకలుగుచున్నది- ఈయుద్ధముయొక్క నిజమైనఅర్థమునుదీనిలోయిమిడియున్న నైతిక ప్రాముఖ్యమునుమన నాయకులు పరిగణించలేదనిదీనివల్ల తేలుచున్నది- ఇండియాలో వివిధపార్టీలకు సమాధానముకుదరకపోవుటవల్ల మనముఅత్యద్రోహము చేయుచున్న మిత్రమండలివారికి ద్రోహముచేయుచున్నవిశ్వమానవస్వాతంత్ర్యోద్యమమునకు కూడా భంగముచేయుటయుకూడా జరిగియుండవచ్చును-

సమానాశయములు

పూర్తిగాపరస్పరవిరుద్ధములైన ఆశయములుగల ప్రభుత్వముల కెన్నటికి నిజమైన యేకీభావముకలుగదని మనముమిక్కిలి స్పష్టముగా తెలుసుకోవలెనుగనక యిండియాదేశములోనున్న అన్నివర్గములున్ను నిజమైన ప్రజాప్రభుత్వతత్వము కలదిగానే ఉండితీరవలెను-ఇండియాలో యిటువంటియేర్పడగల యూనియనులో భాగస్వామిగా ఉండే ప్రతివర్గమువకున్న దానిలోసత్యమున్న సమర్థమున్న అయిన వాక్స్వాతంత్ర్యముకలుగవలెను. ఇందునిమిత్తము ప్రతివర్గమువారున్ను కొన్ని త్యాగములను చేయకతప్పదు

ఇండియాలోని సంస్థానము తటస్థంగాఉండే కాలం గడచిపోయినది-ఇండియాలో యూనియను యేర్పడినప్పుడు అన్ని సంస్థానములున్ను నిష్పంకయముగా చేరవలెను నిలబడగలుగునుగనక అన్ని సంస్థానములున్ను యిటువంటి జాతీయాశయములతో అత్యధికమైనప్రత్యక్షసంబంధమును కలిగిఉండునని నేనుమనఃపూర్వకముగా ఆశించుచున్నాను.

భారతీయులకు సహజమైనధీశక్తి కలదు-దాని ప్రోత్సాహమువలన నిజమైన ప్రజా ప్రభుత్వసిద్ధాంతములు యేర్పడునని నేనుగట్టిగా నమ్ముచున్నాను-వీటిమీద ఆధారపడే యూనియనులో మన్నపజలకు ప్రాతినిధ్య మేర్పడునని నేను నిర్ధారణగా చెప్పగలను

చిన్నసంస్థానాల సమస్య

ఇండియాలో పజలకెందరికిని వికసనార్యము కలిగినపిమ్మట యూనియనులో చేరినప్రతివర్గమున్ను తన. ధర్మమును సరిగా నెరవేర్పవలెను-అందుకు ప్రతివర్గములోను జనసంఖ్య మిక్కిలి హెచ్చుగా వుండవలెను-ఆర్థిక స్థితికూడాసరిగాఉండవలెను ఇది సంస్థానములకుకూడా వర్తించును- ఇప్పుడు సంస్థానములలో కొన్ని పెద్దవిగాను కొన్ని చిన్నవిగాను ఉన్నవి-ఈలోపమును తీర్చుటనుగురించి సంస్థానముల వారిప్పుడు మిక్కిలి శ్రద్ధగాఆలోచించవలెను ఇండియాలోఉన్న అన్ని సంస్థానములున్ను ముఖ్యముగా చిన్నసంస్థానములున్ను ప్రస్తుతపరిస్థితులలో యథార్థస్థితిని తెలుసుకొనివాటినెమరొక్కవలెనని నేను మనఃపూర్వకముగావిన్నవించుచున్నాను ఈసంస్థానములన్నియూలాగుచేసినయెడల మనమందరమునుకోరుచున్న ఆశయము సిద్ధించుటకొరకు అన్నిసంస్థానములున్ను కూడా శక్తివంచనలేకుండా పనిచేయుటసులభమగును.

పరిపాలన సౌకర్యమునిమిత్తము కొన్ని సంస్థానములు ఒకటిగాచేరవలెను-లేదా కొన్ని సంస్థానములు పెద్దసంస్థానముతో చేరవలెను.భూగోళసంబంధములైన కారణములవల్లగాని, యితర కారణములవల్లగాని యిది సాధ్యముకానియెడల అయాచిన్నసంస్థానములు బ్రిటిషిండియాలోనమున్న ఒకరాష్ట్రముతో చేరవలెను-ఇందుకుసంస్థానములు అంగీకరించక యిప్పటివలె ప్రత్యేక ప్రత్యేకముగానే ఉండదలచినను వేరువేరువిధముగా వర్గముల నేర్పరచే యెడలనున్నూ దానికి నష్టము కలుగకమానదు,

ఇతరదేశాల సహాయము

జాతీయ ప్రభుత్వమునకు టెక్నికలు విషయములోను, మిలిటరీవిషయములలోను మిక్కిలి సమర్థులైనవారు సహాయించుటముఖ్యావసరముగనుక యిండియాకు స్వాతంత్ర్యము లభించవలెనన్ని యుద్ధములో మనకువిజయముకలుగవలెనన్ని ముఖ్యముగాకోరుచు యీవిషయములలో ప్రత్యక్షసంబంధమును కలిగియున్న దేశములవారు మనకధికముగాసహాయము చేయవలసినప్పుడు-మనము వారితోకలిసి ఉండవలెను- దీనివల్ల శాశ్వతముగా న్యాయమైన శాంతి యేర్పడగలదు- ఇటువంటి శాంతియేర్పడునట్లు చేయుటలో స్వాతంత్ర్యము గలయిండియా దేశముకూడాఅధికముగా పనిచేయవలసియే యుండును.

మన దేశమునకు అమెరికా దొంతినమువారు అమర్థతజ్ఞులనినవరకు పంపించిరి-మనఆశయములు సఫలమగులాగు మనకు సహాయముచేయవలెనని అమెరికావారు మనఃపూర్వకముగాకోరుచున్నారనుటకిది ఒక ప్రత్యక్షనిదర్శనము-రష్యాదేశముకూడా అమెరికావలెనే సహాయము చేయవలెను. [illegible] మన మీవిషయములో [illegible] మిత్రదేశముల ప్రతినిధులు మనదేశములోను, మన ప్రతినిధులువారి దేశములలోను ఉండవలెను-ఇండియాలో జాతీయప్రభుత్వ మేర్పడినపిమ్మట అప్రభుత్వము వారు చేసినప్పుడు అధికమైనసాహసముతోబహిరంగముగా చెసిన యీసూచనలన్నిటినిఅమలుచేయుటకు గలఅవకాశములనుగురించి చాల శ్రద్ధగాపనిచేయుదురని నేను మనఃపూర్వకముగా నమ్ముచున్నాను

(అ-ప్రె-)

హైదరాబాదు రాజ్యాంగ సంస్కరణలు

సంస్కరణసంఘమువారు హైదరాబాదుప్రభుత్వమువారు కొన్నిదినాలలోనే ప్రవేశపెట్టదలచినారని ఏ-పీ-వార్త ప్రకటించుచున్నది-ఈసంఘమువారియొక్క మూలమున్నగువిచారలు ఈ కొన్ని దినాలలోనే ప్రకటించదలచినారు-ఈసంఘాలు ఫైనాన్సు, పతశాఖ, పరిశ్రమలశాఖ,విద్య, ఆరోగ్యశాఖ, వ్యవసాయశాఖ, హిందూముస్లిముల మతదానములు (ధర్మములు)అనవాటికై ఏర్పాటగును-వీటిపై అగు వ్యయము విషయములో కమిటీవారు సలహానిచ్చుచుందురు- ఏవిధమూలలో ప్రధానమంత్రి ఈసంఘాలలో పనులు [illegible] ముందుననితోమిత్రో [illegible] సలహాల నడుగుచుందురు-కమిటీవారి ఆలోచనలు వీలైనంతవరకు పూర్తిగా ఆలోచింపబడును-

ఫైనాన్సుసలహాసంఘములో ౧౦మందికంటె తక్కువకాకుండా ౨౦మందికంటె ఎక్కువకాకుండా సభ్యులుందురు- అందులోసగము పర్మనెంటు సభ్యులు సగంఅనధికారసభ్యులుందురు- ఈయుభయవర్గాలసభ్యులనుకూడా ప్రభుత్వమువారే నిర్ణయింతురు-అధికారులు మూడేండ్లకాలమువరకుపనిచేయుదురు-పన్నులను హెచ్చించుట లేకపన్నులనుతగ్గించుట క్రొత్తపన్నులను వేయుట మున్నగువిషయాలపై ఈకమిటీవారు సలహానిత్తురు-

ॱॱ ॱॱॱ

౬_౯_౪౨నకు గోపాలరావు గారిస్మారకచిహ్నముగా సికింద్రాబాదులోగుజరాతీరావుగారిచే వితరణ్యాలయములో భవనమునిర్మింపబడినది- దానిప్రారంభోత్సవమును శ్రీరాజా వెంకటరామారెడ్డి బహద్దరుగారు ౨౭-౮-౪౨ తేదీన గావించిరి-

ॱॱॱ

రా॥ బ॥ వేంకట రామారెడ్డి గారి జన్మదినోత్సవము!

శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారి జన్మదినోత్సవము యొక్క సరియైనతేది శ్రావణ బహుళ.అదేప్రకారము హైదరాబాదు నగరమునకలగురువారము ౨౩ అగస్టునాడు మూడుసభలు జరిగెను- ఒకటి జాతీయోన్నతపాఠశాలలో జరిగెను-దానికి పింగళివెంకటరామారెడ్డి దేశముఖుగారధ్యక్షతవహించిరి, సభ ప్రొద్దునుండి ఒంటిగంటవరకుజరిగెను- రెండవది హరిజనవసతిగృహములో శ్రీవారిపటమునకుపుష్పమాలవేసి విద్యార్థులువారినిగురించి సభచేసిరి- మూడవది అదినం సాయంకాలము రెడ్డిహాస్టలులో రెడ్డిహాస్టల్, శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయము, వేమన గ్రంథాలయము, ఎక్సెల్సియర్ స్కూలు, కథా [illegible], గోలకొండపత్రికాలయం మొదలగు సంస్థలన్నిటిపక్షాన మహాసభజరిగెను- స్త్రీలు కొందరువచ్చిరి.సభాభవనము ప్రేక్షకులతోనిండియుండెను-శ్రీపింగళివెంకటరామారెడ్డిదేశముఖు గారు అధ్యక్షతవహించిరి- సభ ౫గంటలకు జరుగవలసియుండెను-కాని రాజాబహద్దరుగారు అర్థగంటయుపావుగంట ఆలస్యముగా వచ్చుటచేత ఆలస్యముగాజరుగవలసివచ్చెను.అందుచేతనే అధ్యక్షులగు దేశముఖుగారు తమ ఉపన్యాసములోదిలో రాజాబహద్దరుగారు ఒకసకాలత్వమందు [Punctuality] తప్ప తక్కినవాటిలో ఆదర్శప్రాయులని సెలవిచ్చిరి-

సభ శ్రీ వేలి రామానుజస్వామిగారి వేదపాఠముతో ప్రారంభమయ్యెను-తర్వాతశ్రీబిరుదురాజు వెంకటశేషయ్యగారు అన్ని సంస్థలపక్షాన ముద్రితమైనసన్మానపత్రమునుచదివి శ్రీరాజాబహద్దరుగారికర్పించిరి- ఆటుతర్వాత ప్రతిసంస్థనుండి ఒక్కొక్కపూలహారము రాజాబహద్దరు గారికి వేయబడెను- శ్రీవారినిగురించి వ్రాసిన ఇంగ్లీషుపద్యాలను రాజరెడ్డిఅనువారుచదివిరి- చక్కని తెలుగుపద్యాలను శ్రీవి-హెచ్-రంగాచారిగారు వ్రాసుకొనివచ్చిచదివిరి, కురవరము ప్రతాపరెడ్డిగారు రాజాబహద్దరుగారి జీవితములోని కొన్ని ఘట్టములను శ్రీవారిజీవితగ్రంథములోనిదివినిపించి సభ్యులకువినోదముకల్పించిరి-జస్టిస్ ఆర్-యస్-నాయకుగారు రాజబహద్దరుగారు ప్రశంసచేసి యిటీవలచారమున ఈసంస్థలు ప్రారంభించినందుకు వారిచ్చిన చాలాప్రశంసించిరి- తర్వాత అధ్యక్షులవారు చక్కని తెనుగులో అర్థగంటకాలము శ్రీవారిజీవితములోనివిశిష్టతలనుగురించి చెప్పుచు శ్రీవారుతమకొప్పమిత్రు లగుటచేత వారినితాము అందరికన్న బాగుగాఎరుగుదుమనియు, వారుచాలాప్రేమమయస్వరూపులనీ వారిక్షకుపట్టినదే వారుచేపట్టినసంస్థలకు రమురుసహాయమును ధరిపలుతోవిరనియు, ఆ తగినట్లుగా రెడ్డిహాస్టలువంటిసంస్థల వివాదఆదరించుకొని వారిఉద్దేశమునకు భంగముకుండా వర్తింపుకోవలెననియు,శ్రీవారుచాని రాడంబరులనియు. గొప్పపదవిలోనున్నను పలేంటిగర్వచిహ్నములేకుండెననియు వారిగుణములను సభ్యులకెరుకపరిచిరి- ఆర్ దామోదరరెడ్డిగారు సభను తెనుగులో ప్రారంభించిరి-శ్రీలావారువృద్ధులో అందరికినిముఖ్యముగాశ్రీ నిజాం ప్రభువుగారికిని కృతజ్ఞత అర్పించిరి-

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం సభలు

సెప్టెంబరు ౧, ౨, ౩ తారీఖులలో ఒంగళ బుధగురువారాలలో ప్రతిదినం సాయంకాలము ౬గంటలనుండిసభలుజరుగును మొదటిదినము నిలయచరిత్ర,నివేదిక,నిలయపు క్రొత్తఎన్నికలును న్నుగునవిజరుగును-రెండవదినము ప్రొఫెసర్ శ్రీ తరితల వీరభద్రుడు ఎం-ఏ-గారు తెలుగుభాషపలటూరిపాటలు అనువిషయముపై ఉపన్యసింతురు. మూడవదినం తాతారి శ్రీరాయప్రోలు సుబ్బారావుగారిఅధ్యక్షతలో కవిసమ్మేళనము జరుగును ద్వాదశవిధకవితలనుగురించి ప్రత్యేకముగాకొందరు కవితాగానముచేయుదురు.

క్రొత్తబరాయి ఏజెంటు

ఇదివరలో ఈపనిని సర్ యం. వెంకటసుబ్బారావుగారు చూచుకొనుచుండిరి.వారియుద్యోగకాలంపూర్తి అయినది-వారిస్థానంలో ఇకముందు బరారుఏజెంటుగా సర్ అబ్దుల్ హమీదుఖాన్ అనువారేర్పాటైనారని నిన్నటిదినములో ప్రకటించిరి-సర్ హమీదుఖాన్ గారు పూర్వము పటియాలాసంస్థానం దివానుగా ఉండిరి.

ॱॱॱ

గోధుమలకరువైనది- ఒకబొంబాయి కంపెనీ హైదరాబాదురాష్ట్రానికి గోధుమలనుండి సప్లయిచేయుటకొప్పుకున్నది కాన ఇకముందు రేషను బట్టలగలవారికి సరంగోధుములుగనంపించడి యియ్యబడునని ప్రకృష్టి శాఖవారు తెలిపినారు.

ॱॱॱ ॱॱॱ

హైద్రాబాదు స్వతంత్రరాజ్యము

అని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించవలెను

ఇత్తెహాదు వారి తీర్మానము

హైద్రాబాదురాష్ట్రీ అంజుమనె ఇత్తెహాదుల్ ముస్లిమీన్ కార్యనిర్వాహకసంఘమువారు ప్రస్తుత దేశపరిస్థితులనుగూర్చి 31 ఆగష్టు నాడు సభ చేసి ఆలోచించి ఈవిధంగా తీర్మానించిరి.

"ఇత్తెహాదు … [illegible]"

బీహారు రాష్ట్రంలో దారుణములు

పాట్నా, ఆగష్టు 28.

[illegible]

పోలీసుస్టేషనుల దహనము

[illegible]

జెయిలుతలుపులను పగులగొట్టయత్నము

[illegible]

అహమ్మదాబాదులో [illegible]

[illegible]

బీహారులో దారుణ మట్టములు

చుట్టుపట్లవారికి ప్రభుత్వపు హెచ్చరిక

రాంచి, ఆగష్టు 28.

గతవారములో జరిగిన అల్లరులలో విధ్వంసకులు విస్తారముగా రోడ్లను రైల్వేలను, టెలిగ్రాఫు టెలిఫోను తీగెలను తపాలాఫీసులను పోలీసుస్టేషను లను యింకా ఇతర ప్రభుత్వభవనాలను నాశన మొనర్చిరి. రవాణారి సంబంధాలను తంతివంటి సంబంధాలను … [illegible] … అని బీహారు ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

[illegible]

మధ్యరాష్ట్రంలో కాల్పులు

[illegible]

ముజఫర్‌పూరు జిల్లాలో పలుచోట్ల

కాల్పులు

[illegible]

బాలికలఉన్నత పాఠశాల

[illegible]

గ్వాలియర్ లో పోలీసు స్టేషనుమీద కార్యకర్తల … [illegible] … (అ-ప్రె-)

శ్రీ అకర్ శిసోదు ఖన్నాగారి ఆస్తి జప్తు

న్యూఢిల్లీ: ఆగష్టు 28.

[illegible] (అ-ప్రె-)

బొంబాయి, ఆగష్టు 28.

[illegible] (అ-ప్రె-)

నిజాంరాష్ట్ర ఆంధ్ర మహాసభ కార్యనిర్వాహకసభ

హైదరాబాదు-దక్కన్, మెహార్ 28 తారీఖు 20-10-1351 ఫ. బుధవారము … [illegible] … సంఘకార్యాలయమున కార్యనిర్వాహకసభ సమావేశము జరుగును. కావున సభ్యులందరు విచ్చేయ ప్రార్థితులు.

చిర్రావూరి రామచంద్రరావు.
కార్యదర్శి.

జిన్నాగారి నైఖరి ప్రొఫెసర్ కబీర్ గారి ఆక్షేపణ

అఖిల భారతదేశపు అజాదు ముసల్మాను మహాసభయొక్క స్థాయీసంఘమునందు ఒక సభ్యుడైన ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ గారు ఇటీవల జిన్నాగారి అధ్యక్షతన ముస్లింలీగు కార్యనిర్వాహకసమితి ఆమోదించిన తీర్మానము సాధింపదగినది కాదని అభిప్రాయపడినారు. పాకిస్తాను సాధింపగల మార్గమును కబీర్ గారు శ్లేషించుచు అట్టి [illegible] సాధించుటకై ముస్లింలీగు ఏమి చేయగలదని అడుగుచున్నారు-

నేడు రాష్ట్రములకు సంపూర్ణస్వయంనిర్ణయాధికారము పద్ధతిపై భారతదేశానికి వెంటనే స్వాతంత్ర్యము కావలెనను కోరికను లీగువారు కూడ కలిగియుండినచో, సంయుక్త జాతులవారలు ఆ కోరికను ప్రతిఘటించియుండజాలరు. అట్లుచేయక లీగువారు అవలంబించిన పద్ధతిని చూడగా దానికోరిక ఐక్యం [illegible] ధైర్యము [illegible] కనిపించగలదు. మరియు ఆపద్ధతిచే వారలు బ్రిటిషు సామ్రాజ్యతత్త్వవాదులలో చాల అభివృద్ధినిరోధకులైనవారి ఆటలకు వశులై పోవుచున్నారు-

బ్రహ్మాండమైన చారిత్రక ప్రవాహము ప్రక్కగా సాగుచుపోవుచుండ తమ కేమియూ కాబట్టనట్లు దూరముగా కూర్చుండి తమాషా చూచుచుండవచ్చునని తలంచుట అవివేకము. [illegible] ధైర్యమున్నవారలు ఈప్రవాహమును దాటిపోవచ్చును- ప్రవాహమును తప్పించుకొనవచ్చునని కొనుచు దూరముగా కూర్చుండువారు ప్రవాహవేగంలో కొట్టుకొని పోగలరు. లీగుచేరినను చేరకున్నను, ముస్లిం భారతదేశము ఇప్పటి మహాసమరములో తనపని చేయగలదు- జిన్నాగారు [illegible] గట్టుమీద తనకేమియు [illegible] కూర్చుండి సంతృప్తి చెందుచుండవచ్చును- [illegible] ముసల్మానులు [illegible] వారలు స్వాతంత్ర్య ప్రజాస్వామికముపై ఆధారపడియుండు [illegible] కృషి చేయగలరు-

సికింద్రాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు (దక్కన్) ఆగస్టు 28

నిజాంరాష్ట్రములో వాణిజ్యము వృద్ధియగుచుండుటవల్ల దాని అవసరము కొరకై స్టాక్ ఎక్స్ఛేంజి ఒకదానిని ఏర్పాటు చేయవలెనని [illegible] ఆలోచించిన కలువురు వ్యాపారస్థులు తీర్మానించినారు-

క్రిప్సు ప్రణాళికలో తప్పు

జార్జిబెర్నార్డుషాగారి అభిప్రాయము

[క్రానికల్ విశేష] లండన్ ఆగస్టు 28

[illegible] సెంట్రల్ హాలులో ఇండియాలీగువారు జరిపిన బహిరంగసభకు జార్జి బెర్నార్డుషాగారు ఈక్రింది సందేశమును పంపినారు:—

"ప్రభుత్వమువారు భారతదేశముతో రాయబారములను ప్రారంభించుటలో మొదటిఅడుగు వేసెదరు [illegible]. కానిఇట్టి [illegible] ప్రభుత్వము ఎప్పుడుగాని అట్లు ప్రారంభించున [ఈవిషయములో పరస్పరవిరుద్ధాభిప్రాయములుగల మంత్రులు చేరియున్న క్యాబినెట్ చే ఏకగ్రీవముగ ఆమోదించబడదని యుండుటచే] షాగారి [illegible] చెప్పియుండునో అంతకంటె ఎక్కువ కానటువంటి ఒకప్రణాళికను సర్ స్టాఫర్డు క్రిప్సు గారికి పంపియుండుట యనునది తప్పు.

కాని విర్దాం[illegible] గతించి పోయినది [illegible] క్రిప్సు [illegible]. ప్రతిదియు [illegible] అంతముకాగ [illegible] స్వాతంత్ర్యము [illegible]

[illegible]

సింగనల్లూరు మిల్లులసమ్మె

మదరాసు ఆగస్టు 28:-

ప్రభుత్వంవారు ఇట్లు ప్రకటించుచున్నారు:—

కోయంబత్తూరు జిల్లాలో సింగనల్లూరునందు 28 తేదీన ౧౦ మిల్లులు సమ్మెకట్టినట్లు తెలిసెను- ఆనాడు ౧౦౦ మందిగుంపు సింగనల్లూరుకల్లుకొట్లను కాల్చివేసి, పోలీసువారువచ్చులోపల పారిపోయిరి-

28 తేదీన ఆజిల్లాలలో ఎటువంటి చర్యలు జరుగలేదు- తక్కిన జిల్లాలలో శాసనోల్లంఘనము స్వల్పముగ జరుగుచుండెను.

సింధులో వెల్లువలు

సింధురాష్ట్రములో దిట్టమైన జనవాసములు కలిగి మంచిపంటలు పండుభూములుగల [illegible] చదరపుమైళ్ళ ప్రదేశము వెల్లువలలో మునిగిపోయినట్లు ఆగస్టు 28 తేదీన సింధురాష్ట్రమంత్రులలో నొకరగు రాయిసాహెబ్ గోకుల్దాస్ గారు ప్రకటించినారు-

రాజకీయపరిస్థితిని సర్దుటకు హక్ గారి యత్నము

బెంగాలు ప్రధానమంత్రియగు ఫజ్లుల్ హక్ గారు ఇప్పుడు దేశములో ఏర్పడిన రాజకీయప్రతిష్టంభనము తొలగించు ఉపాయమును గురించి సప్రూగారితో మాట్లాడుటకై త్వరలో ఢిల్లీకి పోదలచియున్నారు- సర్ తేజ్ బహదూర్ సప్రూ గారిని, సి. రాజగోపాలాచారిగారిని ఇంకను ఇతర నాయకులనుగూడ హక్ గారు సప్రూగారివద్దకు వచ్చి ఈవిషయమును చర్చించుటకై కోరినారు-

చర్చిల్ గారితో పంజాబుప్రధాని సంభాషణ

ఇప్పుడు ఈజిప్టులో నున్న పంజాబు ప్రధాని సర్ సికిందర్ హయత్ ఖాన్ గారు ఇటీవల బ్రిటిషుప్రధాని చర్చిల్ గారితో సంభాషించియుండిరి కదా! ఆసంభాషణలో ఏమియూ చర్చించబడిన వాటిని విశేషములు సికిందర్ హయత్ ఖాన్ గారినడుగగా వారు ఇట్లుచెప్పిరి: "భారతదేశపు యుద్ధసంబంధమగు కృషి సర్వవిధముల ప్రశంసనీయముగ నున్నదని చర్చిల్ గారు చెప్పినారు- నేను వారితో సంభాషించినందువలన భారతదేశమునకు న్యాయము తప్పక కలుగునను సంతృప్తితో నేను తిరిగివచ్చినాను-"

కాంగ్రెసుతో రాయబారాలకై బ్రిటనుపై ఒత్తిడి

కాంగ్రెసుతో బ్రిటిషుప్రభుత్వము రాయబారములను మరల ప్రారంభించవలెనను కోరికను వెల్లడించుటకై లండనులో ఆగస్టు 28 తేదీరాత్రి ఒక సభ జరుపబడినది- ఆసభయందు భారతీయులనేకులుండిరి- ఆసమయమున డాక్టర్ హ్యూలెట్ జాన్సన్ అను మతాధికారియొక్క ఉపన్యాసము [illegible] తాను తమమిత్రుడగు గాంధి గారి విధానమును సమ్మతించకున్నను, భారతదేశములో ఇప్పటిస్థితి ఏర్పడుటకు ఉభయపక్షముల వారితప్పులును కారణమని అభిప్రాయమొసంగిరి- ఈసారి బ్రిటను మొదట రాజీప్రయత్నమును చేయవలెననిరి- "భారతదేశప్రజలకు యుద్ధానంతరము వారలుకోరిన రాజ్యాంగమునిచ్చెదమని ఈసారి నిజముగా మనకభిప్రాయమున్నదని భారతదేశానికి మిత్రరాజ్యముల వారందరు నమ్మకమిచ్చి గ్యారంటీచేయుటకు [illegible]

[illegible]

స్వాతంత్ర్యము నిచ్చుటయును, ఇప్పుడు జాతీయప్రభుత్వము నేర్పాటు చేయుటకును అంగీకరించినచో ఐం[illegible] లోనున్న నుబడుటనున్న భారతజాతీయ నాయకులతో రాయబారములను ప్రారంభించవలెనని ఒత్తిడి చేయునట్టియు తీర్మానము మొకటి ఏకగ్రీవముగా ఆమోదించిరి-

... ...

భారతదేశంలో క్రొత్త రాయబారాలను ప్రారంభించవలెనని కోరుచు నేషనల్ పీస్ కౌన్సిల్ వారి టీకల ఆమోదించిన తీర్మానము ఆగస్టు 28 తేదీన వాషింగ్టను డాక్టర్ హూ [illegible] మనుగుమావిత్తో కూడిన రాయబారాల పర్గముచే అమెరికాగారి రాయబారమునకు అందచేయబడెను-

ఇండియాకు విల్కీగారు రాగలరు

న్యూయార్కు, ఆగస్టు 28

విల్కీగారు మధ్యప్రాచ్యప్రాంతమునకును, రష్యాకును, చైనాకును పోయెదరని మెరికా అధ్యక్షుడగు రూజ్వెల్టుగారిచట ఒక ప్రకటన చేసిరి- విల్కీగారు యిండియాకుకూడ పోగలరని దానిలో లేదు- కాని విల్కీగారు యిండియాకు వచ్చిన పిమ్మటనే చైనాకుపోవలసియుండునని తెలియుచున్నది- ఇప్పుడు యిండియాలో యేర్పడిన రాజకీయపరిస్థితులలో విల్కీగారు జోక్యము కలుగజేసికొనరను భావము కలిగించుటకై కాబోలు రూజ్వెల్టుగారి ప్రకటనలో ఇండియా పేరుబుద్ధిపూర్వకముగా వేవదలబడెనని కొందరనుకొనుచున్నారు-

కొన్ని విశేషాలు

భారత దేశమునుండి ఎగుమతి చేయబడు నూలు బట్టలవిలువ ౧౯౪౦-౪౧సంవత్సరములో పదికోట్లు హెచ్చినది- వాని మొత్తము విలువయూ ౧౯కోట్ల రూపాయలు-

... ...

బర్మాలో ఉంటుండే భారతీయులలో [illegible] మంది ఇండియాకు పంపబడినారు- భూమార్గమున బెంగాలు రాష్ట్రంలోకి ౨౦౦౦౦౦ మంది, అస్సాం రాష్ట్రంలోకి ౨౦౦౦౦౦ మంది సముద్రమార్గాన ౭౦౦౦౦ మంది ఆకాశమార్గాన ౧౨౦౦౦ మంది పంపబడినారు-

... ...

వాయవ్యసరిహద్దురాష్ట్రముయొక్క ప్రభుత్వము వారు పండ్లను వ్యాపారపురీతిమీద ప్రాసెస్ చేయుటకు ఒక ప్రణాళికను ప్రవేశపెట్టినారు- ఇండియా ప్రభుత్వమువారు దానికి కావలసిన యంత్రమును సప్లయి చేయుటకు పెట్టుబడి ఖర్చులో రూ॥ లక్షకు మించకుండ సహాయము చేయుదురని [illegible]

ఈయంత్రము చేసంవత్సరమునకు ౪౦౦౦టన్నుల పండ్లను ప్రాసెస్ చేయవచ్చునని అంచనా. ఈ యంత్రములో ఆవశ్యకమైన ఆధునిక భాగములుండును- పండ్లను ప్రాసెస్ చేయుటకును, ప్యాకింగు చేయుటకును, పండ్లను నిలువచేయుటకును తగిన ఏర్పాటులన్నియు ఈయంత్రములో గలవు-

... ...

యుద్ధసౌకర్యాల కమిటీవారు మెట్రోపాలిటన్ సౌకర్యాలను బాగుచేయుటకై [illegible] ఒకప్రణాళికను సిద్ధము చేసినారు- ఇండియాలోని [illegible] సౌకర్యములను [illegible] సౌకర్యములను [illegible] పరచుటకు [illegible]

హైదరాబాదు నగరములోని శ్రీనిజాం రాష్ట్ర యాదవ యువజన సంఘము తృతీయవార్షికోత్సవము, శ్రీకృష్ణజయంత్యుత్సవము ఈచిత్రభాను నామ సం॥ శ్రావణ బ॥ [illegible] తేదీలు 1942 సం॥ సెప్టెంబరు 3,4,5 తేదీలయందు [illegible]

కోయంబత్తూరు మిల్లుసమ్మె కాల్పులు

మదరాసు ఆగస్టు 28

మదరాసు ప్రభుత్వమువారి ఒక ప్రకటనలో ఈక్రింది సమాచారమున్నట్లు తెలిసినది-

కోయంబత్తూరులో పంకజమిల్లు పనివారలు నిన్న మధ్యాహ్నము పనులకుపోక మార్గముల కడ్డము చేరియుండిరి- కారణమేమని అడిగిన బోనసు గా ఇవ్వవలసినదని అడిగిరి- మిల్లుని ర్వాహకులు ఒక నెలజీతమును మాత్రమే బోనసుగా నిచ్చెదమనిరి- అందుకు పోలీసులు లాఠీలు ప్రయోగించి ఆ పనివారలను [illegible] తొలగించిరి కాని ఆపనివారలు గేటులవలికిపోయి అక్కడి నుండిపోలీసులపై రాళ్ళు రువ్విరి- అందుచే పోలీసులు ఆపనివారలపై తుపాకులను ప్రేల్చవలసి వచ్చెను- ఆపుడు ఇరువురు పనివారలు మరణించిరి. శాసనవ్యతిరేకమైన ఒక సభను పోలీసులు లాఠీ ప్రయోగము చేసి చెదరగొట్టగా ఇరువురు గాయపడిరి- ఆసభయొక్క నాయకుడు అరెస్టు చేయబడెను.

(అ-ప్రె-)

చిలీ రాజ్యంలోకి రహస్యంగా జర్మనులు వచ్చుట

దక్షిణ అమెరికా ఖండములోని చిలీ రాజ్యములోకి అర్జెంటైనా పెరు, బొలివియా రాజ్యాలనుండి రహస్యముగా వచ్చినట్టి ౫౦ మంది విదేశీయులు పోలీసులచే శాంటియాగోలో అరెస్టు చేయబడిరని ఆగస్టు 28 తేదీ వాటి వార్త. ఇట్టి విదేశీయులలో ఎక్కువమంది జర్మనులట-

భూకంపము

ఆగస్టు 28 తేదీన దక్షిణ అమెరికాలోని పెరు రాజ్యంలో భూకంపము కలిగెను- ఆ సేకులు మరణించియుండవచ్చునని భయముగ నున్నది చాలా [illegible]

బ్రెజిలులో క్రైస్తవసన్యాసిని జర్మనులకు బ్రాడ్ కాస్టుచేయుట

బ్రెజిలు [illegible] స్టేటులో ఒక క్రైస్తవ [illegible] పోలీసులు [illegible] క్రైస్తవసన్యాసిని ప్రార్థన చేయుచున్నట్లు [illegible] రహస్యపు రేడియో [illegible] జర్మను [illegible] బ్రాడ్ కాస్టు చేయుచుండెను [illegible] పోలీసులు [illegible] ఆగస్టు 28 తేదీ [illegible]

ఇండియాకు బర్మా గవర్నరురాక

బర్మాగవర్నరుగారు సర్ రెజినాల్డ్ డోర్మన్ స్మిత్ గారు బర్మాయుద్ధమునుగురించి బ్రిటిషుప్రభుత్వానికి నివేదించినతర్వాత ఆగస్టు 28 తేదీన విమానంలో ఇండియాకు చేరుకొనినారు-

హల్ గారితో లార్డుహాలిఫాక్సుగారి సంభాషణ

అమెరికాలో బ్రిటిషు ప్రభుత్వపు రాయబారియగు లార్డుహాలిఫాక్సు గారు [illegible] ఇంగ్లాండుకు పోయియుండిరి- వారుతిరిగి అమెరికాకు చేరుకొని అమెరికా ప్రభుత్వవిదేశాంగ శాఖామంత్రియగు కార్డెల్ హల్ గారితో ఆగస్టు 28 తేదీన సంభాషించిరి- మధ్యప్రాచ్యములోను ఇండియాలోను పసిఫిక్ ప్రాంతములోను స్థితినిగురించి మాటాడితిమని లార్డుహాలిఫాక్సు గారు చెప్పినారు-

Andhra Publishing co.

బీహారులో రోడ్లవిధ్వంసము

పాట్నా, ఆగస్టు ౨౯ [ఆలస్యంగా చేరినది]

బీహారురాష్ట్రంలో షాహాబాదుజిల్లాలో డుమ్రాఁవునుండి బక్సారువరకుపోవుచుండిన కొంద రుపోలీసులు, సేనలు ఆగస్టు ౧౭-వ తేదీన అనేక స్థానములలో రోడ్లను ధ్వంసముచేయుచుండిన జనులగుంపులపై తుపాకులను ప్రేల్చవలసి వచ్చినదని తెలియుచున్నది. అక్కడనుండి పాట్నాకు పోవుచుండిన ఒక సైనికదళము రైలుకట్టను ధ్వంసముచేయ యత్నించుచుండిన గుంపులపై అనేకపర్యాయములు కాల్చవలసి వచ్చినది. ఈవిషయములు బీహారు ప్రభుత్వమువారు నిన్నరాత్రి జారీచేసిన ఒక ప్రకటనలో తెలియజేయబడినవి.

ముజఫర్పూరుజిల్లాలో ... పోలీసు స్టేషనులు ధ్వంసముచేయబడినవి. ... ఒక పోలీసు కానిస్టేబిలు నిహతుడయ్యెను. ఒక సబిన్స్పెక్టరుకు పెద్దగాయమయ్యెను. ... పోలీసు సబిన్స్పెక్టరును చంపి కాల్చివేసిరి.

... ఆగస్టు ౧౮వ తారీఖున ... ఒక గుంపుపై తుపాకులను ప్రేల్చగా ౧౫మంది నిహతులైరి.

పాట్నాజిల్లాలోని బార్ లో ఆగస్టు ౧౬వ తారీఖున ... ఒక గుంపుపై తుపాకులను ప్రేల్చవలసి వచ్చినది. ... నిహతులైరి. ... ఆగస్టు ౧౭వ తారీఖున ఒక ... [illegible] ... ప్రేల్చవలసివచ్చెను. ఆగస్టు ౨౦వ తారీఖున పాట్నాజిల్లాలో రోడ్లుపై చెట్లుపడగొట్టుచుండిన చిన్నగుంపులపై పోలీసులు తుపాకులు ప్రేల్చి చెదరగొట్టిరి. కాని గాయములు ఎవరికి తగులలేదు. [అ-ప్రె]

కాన్పూరులో కాల్పులు!!

ఆగస్టు ౨౦ ప్రభుత్వప్రకటన యిట్లు తెలియుచున్నది.

"ఆగస్టు ౧౭వ తేదీ కాన్పూరులో ... పోలీసువారిమాటలతో ... ప్రేల్చవలసివచ్చినది ... ఇంకా తెలియవలయును [అ ప్రె]

సూరత్ జిల్లాలో ప్రేల్పులు!

... సూరత్ జిల్లా ... పోలీసులు కాల్చగా ... ఒక పోలీసు ... పోలీసులు ఆత్మరక్షణకై తుపాకులు ప్రేల్చిరి ... గాయపడిరి ... అ-ప్రె

కలకత్తాయందు చెలరేగినది

కలకత్తా ఆగస్టు ౨౮

... నేటి ఉదయం నగరము ఉత్తరదిశలో కొన్ని అల్లరులు చెలరేగినవి. కొన్ని చోట్ల ట్రాములపై ప్రజలు ... మరొకచోట ట్రాము ... నిప్పుపెట్టుటకై యత్నము జరిగెను. విశేష నష్టము కాకమునుపే పోలీసులు అణచివేసిరి.

[అ-ప్రె]

ఝాన్సిలో ఔదార్యము

ఝాన్సి ఆగస్టు ౨౯

ఝాన్సిజిల్లా జిల్లా అధికారుల తెలివివల్ల ఆజిల్లాలో ... అల్లరులులేవు. ఆజిల్లాలో ... ఊరేగింపు ... ఆజ్ఞ ... అధికారులు మతసంబంధములైన ఊరేగింపులను ... రైల్వే అధికారులు ... రైల్వే ప్రాంతములో ... ఒక కాంగ్రెసీయుడు ... పిలిచాడు. (అ-ప్రె-)

పత్రికల విశ్రాంతి.

'సాధన'

అనంతపురమునుండి వెలువడు 'సాధన' అను వారపత్రికను, ప్రభుత్వనిర్బంధమువలన ... పత్రికాధికారులు ... తేదినుండి నిలిపి వేసిరి (అ ప్రె)

తమిల్ మణి

మద్రాసునుండి వెలువడు తమిల్ మణి, అను జాతీయవారపత్రిక ... ౩౦ తేదినుండి ఆపివే యబడునని తెలియుచున్నది-

[అ-ప్రె]

ఆగస్టు ౧౩నుండి ౨౦వరకు పాట్నాలో టపా బట్వాడా లేదు- ... టపా బట్వాడా ... ఒకవారంరోజులపాటు సంయుక్తరాష్ట్రమునుండి పాట్నాకు టపాలు చేరలేదు, [అ-ప్రె-]

అరెస్టులు

పాట్నాజిల్లా బీహార్ ప్రాంతమున అనేకుల యిండ్లను సోదాచేసిరి- ఆయిండ్లలో లూటీచేసిన వస్తువులు చాలదొరికినవి. అందుకై పలువురను అరెస్టు చేసిరి-

చోటానాగపూరులోను ఝారియాలోను ... ఝారియాలో అల్లరులు జరుగుటచే కొంత ఆస్తి నాశనమయ్యెను- (అ-ప్రె-)

మధ్యరాష్ట్రంలో కాల్పులు

ఆగస్టు ౨౮ నాటి ప్రభుత్వప్రకటన యిట్లు తెలుపుచున్నది-

సాగర జిల్లా ... పోలీసుస్టేషనుపై ఒకగుంపు ... పోలీసువారు ప్రేల్చిరి. గుంపులో ముగ్గురు గాయపడిరి. అల్లరులు చేసినకొందరిని పట్టుకొనుటకై ... పోలీసులుపోగా ప్రజలువారిని రాళ్లతో కొట్టిరి- పోలీసులు ప్రేల్చిరి. ఇద్దరు చచ్చిరి- పోలీసులకు దెబ్బలు తగిలెను. ఇదే మధ్యరాష్ట్రంలో బేతుల్ జిల్లాలో ఒకగుంపు లూటీలు, దహనములు, ... చేసినట్లు ... ఆగుంపును ... చెదరగొట్ట యత్నించి విఫలులై తుపాకులను గుంపుపై ప్రేల్చుటకాజ్ఞ నొసగెను- ... ప్రేల్చబడినవి- ఇద్దరు చచ్చిరి, ౩ గురు గాయపడిరి-

ఇదేరాష్ట్రమున ... గ్రామంలో కొందరు అల్లరికారకులున్నట్లు తెలిసి అరెస్టుచేయుటకై పోలీసులు కొందరువెళ్లి ... ఆ పోలీసులపై ... పోలీసులు తుపాకులను ప్రేల్చిరి- అందువల్ల ఇద్దరు జనులలోని వారలు మరణించిరి- పోలీసులలో ఎవరికిగాని గాయములు తగులలేదు- (అ-ప్రె)

అల్మోరాలో కాల్పులు

అల్మోరా, ఆగస్టు ౨౮

సంయుక్తరాష్ట్రంలో అల్మోరాలో ఒక అల్లరిగుంపుపై పోలీసులు తుపాకులను ప్రేల్చవలసి వచ్చుటచే ఇద్దరు హతులైనట్లు తెలియుచున్నది- (అ ప్రె-)

సగర దీపము

[illegible]

"భారత శాసన సభ"

సెప్టెంబరు ౧౫ తారీఖున ఢిల్లీలో భారత శాసన సభసమావేశము ... ఏడు పనిదినములు సమావేశము జరుగును- ... ౧౯౪౨ సంవత్సరపు ఆయ-వ్యయపట్టికను ... సమావేశము ... జరుగును.

[అ-ప్రె]

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయిలు
ఆరునెలలకు ,, 3-10-0 ,,
బ్రిటిషిండియాలో సం॥ చందా 6 కల్దారు
విడిప్రతిక 0-1-9
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions
Best Medium For Advertisement

Volu 17 — No 34 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | **31—8—1942**

ఇదంతా కాంగ్రెసు కుచేష్ట

మద్రాసు ప్రభుత్వ ప్రకటన

మద్రాసు ప్రభుత్వమువారిట్లు ఏ-పి-ద్వారా ప్రకటించినారు.

ప్రభుత్వముయొక్కయు రైల్వేయొక్కయు సొత్తులపై దౌర్జన్యము ఉత్తరాష్ట్రములో అనేక చోట్ల జరిగియున్నట్టివి అక్కడక్కడ దినపత్రికల వలననియు, కాంగ్రెసు నాయకులు ఇట్టివాటిని ప్రోత్సహించరనియు అనేకసారులు ఇదివరలో పలువురు చెప్పుచుండిరి- కాని ప్రభుత్వమువారికిదొరికిన ఆధారాలను బట్టి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ వారు జిల్లా కాంగ్రెసు సంఘాలకన్నింటికిని సత్యాగ్రహమును జరిపించు విధానములో తెలిపి [illegible] తెలిపినారు.

[1] టెలిఫోనుతీగ, తంతులను తెగగొట్టవలెను. [2] రైలుపట్టాలు లాగివేసి వారధులను పడగొట్టవలెను- (3) రైలుబండ్లలో ఆపాయంగాలు ముకలాల టిక్కటు లేకుండా ప్రయాణం చేయవలెను. (4) పోలీసు కచ్చేరీలను ఇతర ప్రభుత్వ కచ్చేరీలను పట్టుకొని వారి కార్యములను జరగనీయకుండా చేయుటకు ప్రయత్నించవలెను- (5) హర్తాలులు జరిపించవలెను- (6) కల్లుసారా దుకాణాలపై పికెటింగు చేయవలెను. (7) ప్రభుత్వమువారి యుద్ధ ప్రయత్నాలలో ఆటంకాలు కలిగించవలెను-

ఈపద్ధతి కమిటీవారు, కేరళ కాంగ్రెసుకమిటీ వారును ప్రచారముచేసినారు

ఆంధ్రకాంగ్రెసు కమిటీవారిచ్చిన పై సూచనలలో [illegible] ప్రభుత్వమువారికి [illegible] గోదావరి జిల్లాలలో [illegible] ప్రజలు రైలు పట్టాలు లాగివేయుట టెలిఫోను తీగలు కొట్టివేయుట కచ్చేరీలు సామానులను నష్టము కలిగించుటయును తంతులను తెగగొట్టుటకు శోధించియుండినట్లు ప్రభుత్వానికి తెలియవచ్చెను- కావున ఈచర్యలు కన్నింటికిని మూలము ఆంధ్ర కాంగ్రెసు కమిటీయేయని ప్రభుత్వానికి సందేహము లేకుండా తెలియవచ్చినది-

రామ్నాడుజిల్లాలో తుల్లంకుర్చిఆనేగ్రామము లో జిల్లా మేజిస్ట్రేటును చూపరించెంటు అయుధ సమితి మనుపోలీసుదళముతో ఆల్లరిచేయుచున్న జనులగుంపును చెదరగొట్టుటకు వెళ్ళగా ఆయు ధాలను ధరించిన జనులగుంపు చేరువనుండిన ఒక కొండపైనుండి పోలీసువారిని కొట్టసాగిరి-జిల్లామే జిస్ట్రేటు ఆజ్ఞపై పోలీసులు 6 సార్లు కాల్చిరి- చాలామంది చనిపోవుట గాయపడుట జరిగెను- ఆయుధములు అరెస్టు చేయబడిరి- దక్షిణ నరాలో వైందూరు కలుదుకోణమునుదోచిచేసి కాల్చివే సిరి-

కోయంబత్తూరుజిల్లాలో సింగనల్లూరు చేను వనరెండు కలుదు కొంతములు దోపిడి చేయుబడెను. సింగనల్లూరులో మిల్లులు కొన్ని మూయబడినవి. జరుగు చున్నవి- కాని నెమ్మదిగా ఉన్నవి. పోలీసు స్టేషనుపై దౌర్జన్యము చేసినందుకు ఒకరు అరెస్టు చేయబడిరి- (ఆ-ప్రె)

వర్ధా నాయకుని అరెస్టు

వర్ధాగంజు, ఆగస్టు 28

వర్ధా తాలూకా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ బాపూరావు దాగడే గారు దర్శనము చేయబడిరి. ఆరెస్టు చేయుబడిరి.

ఆర్వితాలూకాలో మరిఒకరుండి అరెస్టు చేయబడిరి- ఆర్వి ఆర్వియందు కర్ఫ్యూ ఉత్తరువు కొంతసంగతి పబడెను- [ఆ-ప్రె-]

గుజరన్వాలా కాంగ్రెసువారికి శిక్ష

లాహోరు, ఆగస్టు 29

గుజరన్వాలా కాంగ్రెసువారి ఇద్దరు జిల్లా వారికి ఆర్డినెన్సు క్రింద వెంబడి తెగమున సం 1 కమిటీకి శిక్ష విధించెను. జిల్లా మేజిస్ట్రేటు విధించెను- (ఆ-ప్రె)

మైసూరు సంస్థానంలో అల్లరులు

బెంగళూరు, ఆగస్టు 21

మైసూరుదొరతనమువారు నేడిట్లు ఒక ప్రకటన చేసిరి.

"ప్రజలు రెండు కోర్ట్ గుమస్తాల తో ఘర్షణ పెట్టిరి- కొన్ని టెలిగ్రాఫు తీగెలను దొంగిలించిరి- మైసూరు ప్రధాన స్టేషను రైల్వే జిల్లా మేజిస్ట్రేటు స్టేషను పోలీసును చూపరించెంటు మెయిల్ వారి నాశనమునకు యత్నించిరి- ఇప్పుడు టెలిగ్రాఫువార్తలు సరిగా జెప్పుచున్నవి- ఈ నెల 28వ తేదీ వరకు [illegible] కాల్పుబడినపుడు మృగురు చనిపోయిరి- కొందరికి గాయాలు తగిలెను- వారిలో ముగ్గురు దవాఖానాలో చని పోయిరి- అంతటను శాంతి ఏర్పడెను. (ప్రె.)

రామ్నాడుజిల్లాలో కాల్పులు

మదరాసు ఆగస్టు 28

చెన్నరాష్ట్రప్రభుత్వమువారి క్రింది ప్రకటన చేసిరి-

గుంటూరుజిల్లాలనుండి ఆల్లరులు జరిగినట్లు వార్తలు రాలేదు-

కిరోసీనుకు బదులుచమురు

కిరోసీనుకు బదులుగా మారింటుపారు కిరోసీను ఉపయోగించవలెనని ఏర్పాటు [illegible] దీపాలకు వాడుకొనవచ్చునని హైదరాబాదుసంస్థానములో ఒక కెమిస్టు కనుగొనెను. ఈ విషయాన్ని బొంబాయి గవర్నరుగారి సలహాదారుడగు నైట్ గారు అగస్టు 28వ తారీకున బొంబాయిలో పత్రిక విలేకరులతో చెప్పిఅదిబాగున్నదని అన్నారు- హైదరాబాదుసంస్థానమునుంచి కొన్ని నమూనాలను బొంబాయి స్టేట్ కి వచ్చు చున్నవని అన్నారు

ప్రకటన

హైదరాబాదు బ్రాడ్కాస్టింగుస్టేషనుకొరకు ఒక తెలుగు అనువాదకుడును ప్రసారకుడును (అనౌన్సర్) కావలెను నెలకు ఓ- యస్- రు- 50 లు జీతము ఇవ్వబడును-

దరఖాస్తులు 1351ఫ ఆబాన్ 10వ తేదీలోపుగా మొహతిమిమ్ సాహెబు హైదరాబాదు బ్రాడ్కాస్టింగు స్టేషనుకని వ్రాయవలెను.

(సం) మహబూబ్ ఆలీ
తాహెర్ మొహతిమిమ్

ఇపుడు జరమను బలముయొక్క స్థితి

విపత్తునుగురించి బ్రిటిషు వైమానిక మంత్రి వివరణ

బ్రిటిషుప్రభుత్వపు విమానశాఖ మంత్రియగు సర్ ఆర్చిబాల్డుసింక్లేయరు గారు అగస్టు 28వ తేదిన ప్యాన్నియాలో ఉపన్యసించుచు బ్రిటిషు విమానములు జర్మనీపై విమానాక్రమణాధిక్యము గానిలేకుం డ దెబ్బలను తీయుచుండగలవని చెప్పిరి-

చాలఅవసరమైనందినందువల్ల నే చర్చిల్ గారు మేలకొంది మాస్కో ప్రయాణము చేసి స్టాలిను గారితో మాట్లాడబోయిరని. ఇట్లు చెప్పిరి: "భూమిమీదను,సముద్రముమీదను నాజీబలము పరాకాష్ఠనందికొన్నది- విమానబలము ఇప్పటికనకు ఇంత మాత్రమే కట్టినది- ఇట్టిబలముతో నాజీ ప్రజాస్వామిక వ్యవస్థ కజాతులబలముపై [illegible] ఆటోకటో [illegible] నుకున్నారు- జర్మనులకుర [illegible] ఇపుడు జర్మను సేనలు ప్రపంచములో ఇదివరలో ఎన్నడు కని విని యెరుగని శక్తిని కలిగియున్నవి. అది ప్రదిగా చేరినను ఆ ప్రతిపాక్షమగారక్షణ రచనలను కుకకు పెట్టుకొనుచు పోవుచున్నది. మనఅదృష్టములో ఇపుడొకగొప్ప విపత్తు ఉన్నది- ఇప్పుడు ప్రతిదినము ముఖ్యమైనదియే- ఒక్కదినమునైనను వ్యర్థముచేయరాదు- మనలో ప్రతియొకని శ్రద్ధను, శక్తిని యుద్ధ సంబంధమైన కార్యములయందే వినియోగించవలెను- ,

అందుచేతనే బ్రిటిషు బాంబరు విమానాలు జర్మనీలో కల కార్ఖానాలు సంబంధమైన పరిశ్రమలపై ముమ్మరముగా ఎక్కువగా ఉపయోగించ బడుచున్నవని సర్ ఆర్చిబాల్డుసింక్లేయరు గారు చెప్పిరి-

అమెరికాలో యుద్ధసామగ్రుల ఉత్పత్తియొక్క స్థితి

అమెరికాలోయుద్ధ సామగ్రుల ఉత్పత్తియొక్క ప్రధానాధికారియగు డొనాల్డు నెల్సన్ గారు ఈఆగస్టు 28వ తేదినాడు అమెరికాలోయుద్ధసామగ్రుల ఉత్పత్తి ఇపుడెట్లున్నదో విమర్శించుచు నిట్లుచెప్పినారు:—

ఉత్పత్తి క్రమముగా వర్ధమానముగనున్నది- రాబోవు కొద్దినెలలలో విమానాల ఉత్పత్తి ముందు అను కొన్నంతకాగలదనిఅనుకొనము- ఉక్కినిబాగు చేయుటకు చాలసమయము పట్టుచున్నది మధ్యరకపు టాంకుల ఉత్పత్తి ముందుగా అనుకొనినంతకంటె ఎక్కువగా నేయున్నది- విమాన ధ్వంసకములైన తుపాకుల ఉత్పత్తి కూడ వృద్ధిచెందినది-

బ్రిటిషు జలాంతర్గామి నష్టము

'అప్హోల్డర్' అను బ్రిటిషుజలాంతర్గామి మధ్యధరా సముద్రంలో పనిచేయుచుండుటది-అది శత్రువులచే ముంచివేయబడినది-

జర్మను విమానాలు అమెరికనువిమానాలతో పోరుట

జర్మను విమానాలు ఇంగ్లాండు వద్ద ఉత్తర సముద్రముపైన ఆగస్టు 27వ తారీకున అమెరికా సంయుక్త రాజ్యమువారి 12 విమానాలను ఎదుర్కొనిపోరాడినవి- 20నిమిషాలు పోరుజరిగినది అమెరికా వారి విమానాలనుండి జర్మను విమానాలకు దెబ్బలు తగిలినవి-

ఇంగ్లాండులో విమానంనుండి జర్మనులు దిగుట

లండను పోలీసులు అగస్టు 28వ తేదిన ఆ గ్నేయ దిశ పరిసరపు గ్రామప్రాంతములలో ముగ్గురు జర్మనులు పారచ్యూటులనుండి దిగినట్లు తెలిసివారలను కొరకై గాలింపసాగిరి- జర్మనుల విమానము బాంబు [illegible] జర్మనులను క్రిందికి దిగవిడిచినట్లు అగపడెను-

మ॰ ఘ॰ వ॰ నిజాంస్టేటురైల్వే

నోటీసు

1 సెప్టెంబరు 1942 నుండి ఈరైల్వేలో పార్సిళ్ళు మరియు లగేజి బుక్కింగుపై ఈ క్రిందినిబంధనలు ఏర్పాటు చేయనైనవి. ఈనిబంధనలు ప్రభుత్వము మరియు మిలిటరీ అవసరముల విషయములో వర్తించవు-

1 పార్సిళ్లు

ఈక్రిందిసరకులు ప్యాసింజరు రైళ్ళద్వారా పార్సిల్సుగా తీసికొనబడవు-

వెదురుబొంగులు	కట్టు ఇనుము
ఎముకలు	చిల్లరగాఇనుము, ఉక్కు
బండి (చట్టము మరియు చక్రములు)	కడ్డీలు, రేకులు లేక ముద్దలు
మంచాలు	ప్రత్తియంత్ర చక్రముయొక్క ఇనుపభాగంలు
సంచులలోజొగ్గు	బెల్లము
మిరుపవరుగు	ఎండుటాకులు
ప్రత్తి	చాపలు
ఖాలీడబ్బాలు, పీపాలు, డమ్ములు	నూనెలు
ఖాలీకట్టెపెట్టెలు (పండ్లుఎగుమతుదిగుమతులకుఅవసరములకు ఖాలీవిగాక)	పెయింట్లు
	బట్టలు
వంటచెరుకు	●ఆలుగడ్డలు
ఫర్నీచరు	చక్కెర, మల్లురోలర్లు
నెయ్యి	కిట్టెలు, చర్మములు
ధాన్యము	స్లేట్లు, చక్కెర, టేకుకట్టె
గడ్డి మరియు ఎండుగడ్డి	పొగాకు, పసుపు
బస్తాలు	అన్నివిధములక్వాతీగలు, చేదులకువాడు
తోళ్లు	గిలకలవంటి కట్టెసామానులు, ఉన్ని

●వీటినిమాత్రము ఈరైల్వేలోయుందుస్టేషను మరియు జి.ఐ.పి. రైల్వేస్టేషనులకు అక్కడనుండి ఈరైల్వేలోనికిని ఎగుమతిదిగుమతులకు బుక్కింగుచేయబడును.

2 లగేజి

లగేజి విషయములో ఒక్కొక్క ప్రయాణికునికి ఉచితముగా విడువబడు బరువుతోసహా, ఎక్కువలో ఎక్కువ యీక్రింద సూచింపబడిన వానికంటె అధికముగుబరువును బుక్కింగు చేయబడదు

	మణుగులు		మణుగులు
1 వ తరగతి	6	ఇంటర్ తరగతి	3
2 వ తరగతి	4	3 వ తరగతి	2½

చీఫ్ కమర్షియల్ మేనేజరు

Printed & Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor: S. Prathapa Reddy B. A. B. L.